# వైకుంఠ వైభవం

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు.. భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

మూసారాంబాగ్‌లోని ఆండాళ్ నిలయంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి వేడుకల్లో వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 23: వైకుంఠ ఏకాదశి సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వేంకటేశ్వర ఆలయంతో పాటు నర్కూడ గ్రామంలోని అమ్మపల్లి దేవాలయాలకు భక్తులు భారీగా ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. నర్కూడ గ్రామంలోని అమ్మపల్లి ఆలయంలో జడ్పీటీసీ నీరటి తన్విరాజు దంపతులు స్వామి వారికి పల్లకీ సేవా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆవుల శ్రావణ్, ఆలయ డైరక్టర్లు లావణ్య విశ్వనాథం, నాయకులు శివాజీ, బూర్కుంట మహేశ్, వినోద్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. దీంతో పాటు పీఏసీఎస్ చైర్మన్ బుర్కుంట సతీశ్ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు.

- మాదన్నపేట, డిసెంబర్ 23: సంతోష్‌నగర్‌లోని గోదా సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయం, మాదన్నపేట కూరగాయల మార్కెట్‌లోని భూలక్ష్మి అమ్మవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. కూరగాయల మార్కెట్‌లో భూలక్ష్మి అమ్మవారి దేవాలయం నుంచి రైతులు, కమీషన్ ఎజెంట్‌లు రథంపై అమ్మవారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్యకుడు నలుదీగ శ్రీనివాసులు, మార్కెట్ ఆలయ నిర్వాహకులు రుద్ర నర్సింహ, సింగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, అశోక్ కుమార్, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మణికొండ, డిసెంబర్ 23: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి పర్యదిన సందర్భంగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. ప్రధాన అర్చకుడు నర్సింహాచార్యులతో పాటు అర్చకులు రాజగోపాలచారి, ఆనంద చారి తదితరులు పాల్గొన్నారు.
- మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 23: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్ వెంకన్న గుట్టపై వెలిసిన వేంకటేశ్వర స్వామి దర్శనానికి నగరం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.
- మలక్‌పేట, డిసెంబర్ 23: మూసారాంబాగ్, పాత మలక్‌పేట డివిజన్లలో రామాలయాలు, వేంకటేశ్వర దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మూసారాంబాగ్‌లోని ఆండాళ్ నిలయం, ఎస్‌బీఐ కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, శాలివాహనగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, అదేవిధంగా పాత మలక్‌పేట డివిజన్‌లోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయానికి వేకువజామునుంచే భక్తులు బారులు తీరారు.
- సైదాబాద్, డిసెంబర్ 23: సైదాబాద్ పూసల బస్తీలోని అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం, మలక్‌పేట దయానంద్ నగర్‌లోని హరిహర మైసమ్మ క్షేత్రం, సైదాబాద్ కరణ్‌బాగ్ మల్లికార్జునస్వామి ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

మలక్‌పేట హరిహర మైసమ్మ క్షేత్రంలో వేంకటేశ్వర స్వామికి పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు

టీఎన్‌జీవోస్ కాలనీలో వెంకన్న గుట్ట వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కోలువుదీరిన స్వామి వారు

నర్కూడ గ్రామంలోని అమ్మపల్లి ఆలయంలో స్వామివారికి పల్లకీ మోస్తున్న జడ్పీటీసీ తన్విరాజు దంపతులు

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

- మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

వాహెద్‌నగర్‌లో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, డివిజన్ అధ్యక్షుడు షఫీ

మలక్‌పేట, డిసెంబర్ 23: ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతాయని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల తెలిపారు. పాత మలక్‌పేట డివిజన్‌లోని వాహెద్‌నగర్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ బిర్జిస్ ఉన్నీసా, మెడికల్ అధికారి డాక్టర్ జ్యోతి, డాక్టర్ తరుణ్ పర్యవేక్షణలో నిర్వహించిన నేత్ర, దంత వైద్య పరీక్షలు, ఆర్థోపెడిక్, న్యూరో పరీక్షలతోపాటు ఆయుర్వేదిక్, కొవిడ్ టెస్టులతో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ.. పాత మలక్‌పేట డివిజన్ మూసీ పరీవాహక ప్రాంతం పొడవునా ఉండటంతో ఈగలు, దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, ప్రజలు ఎక్కువగా అనారోగ్యాల బారినపడే అవకాశం ఉన్నందున ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసేందుకు ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మలక్‌పేట నియోజకవర్గంలో అనేక బస్తీలు కాలనీలు ఉన్నాయని, చాలామంది పేదలు అనారోగ్యానికి గురైనా, ప్రైవేట్ దవాఖానల్లో మెరుగైన వైద్యం చేయించుకునే స్థితిలో లేరని, వారందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత మలక్‌పేట డివిజన్ బస్తీ దవాఖాన, శాలివాహన నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు, సిబ్బందితోపాటు డివిజన్ ఎంఐఎం నాయకులు షఫీ, వాసు, సజ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను చెల్లించండి.. అభివృద్ధికి సహకరించండి

బండ్లగూడ, డిసెంబర్ 23: ఆస్తిపన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ తెలిపారు. శనివారం సూపరింటెండెంట్, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్‌కలెక్టర్లతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను వసూలులో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2023-2024) డిమాండ్ రూ.52కోట్ల 46లక్షల ఉండగా ఇప్పటి వరకు రూ.31 కోట్ల 50లక్షలు వసూలయ్యాయని తెలిపారు. మిగతా రూ.21కోట్ల పన్ను వసూలులో సిబ్బంది వేగం పెంచాలని తెలిపారు. బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు ఉదయం 8 గంటలకు బస్తీల్లో పర్యటించి బకాయిదారులకు అవగాహన కల్పించి వారిచే పన్ను చెల్లించేలా చూడాలని తెలిపారు.

## పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా చేపట్టండి

బండ్లగూడ, డిసెంబర్ 23: పారిశుధ్య నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని పారిశుధ్య కార్మికులను కమిషనర్ శరత్‌చంద్ర అదేశించారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ తమ ఇండ్లలోని చెత్తాచెదారాన్ని ఇంటి వద్దకు వచ్చే చెత్త ఆటో వారికి అందించాలన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

మణికొండ, డిసెంబర్ 23: పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని వీఆర్‌ఫర్‌యూ గ్రూప్ సేవా సంస్థ అధ్యక్షుడు బాపూజీ, కార్యదర్శి సీతారాందాస్ తెలిపారు. పావన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నార్సింగిలో పేద కార్మికులకు, ప్రజలకు దుప్పట్లు, అల్పాహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ కృష్ణ గోషాలలో గోసేవ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి రోక్కం కుమార్‌రావు, సభ్యులు నిర్మల్ గోలేచ, దిలీప్ కక్కడ్, సాంబశివరావు, నాగేంద్ర, శివరామకృష్ణ, ప్రభావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రైమరీ పాఠశాలలో బిల్డింగ్ పనులను ప్రారంభిస్తున్న నార్సింగి మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకటేశ్‌యాదవ్

## చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు

మణికొండ, డిసెంబర్ 23: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శక్తివంచన లేకుండా పని చేస్తున్నామని నార్సింగి మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ తెలిపారు. శనివారం నార్సింగి మున్సిపల్ 16వ వార్డులోని ప్రైమరీ పాఠశాలలో రూ.1.35కోట్లతో నిర్మించనున్న బిల్డింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తమవంతు బాధ్యతగా పని చేస్తున్నామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల స్థలంలో నూతన బిల్డింగ్ పనులను చేపడుతున్నామన్నారు. ఇందులో స్టోర్ రూమ్, తరగతి గదులు, వంట గది, ఆఫీసర్ రూమ్‌లు తదితర వాటిని నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా చూస్తామన్నారు. అందులో భాగంగా టాయిలెట్స్, మంచినీరు, ఆట సామగ్రి, బెంచీలు తదితర వాటిని సమకూరుస్తున్నామన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబుద్ధులు నేర్పిస్తారని విద్యార్థులు శ్రద్ధగా విని చదువుకోవాలన్నారు. చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నర్కూడలో రైతు దినోత్సవాల్లో పాల్గొన్న శాస్త్రవేతలు, రైతులు

## ఘనంగా రైతు దినోత్సవాలు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 23: శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలోని రైతులు మల్లేశ్, లింగంరామారావు వ్యవసాయ భూముల్లో శనివారం భారతీయనేల, భూ ఉపయోగ అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ రైతుల దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వై.సురేశ్‌కుమార్, డి.రాజాలు మాట్లాడుతూ.. రైతులు దేశానికి వెన్నెముఖ వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పంటలకు రసాయన ఎరువులు వాడితే వచ్చే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేతలు అముల్, నాగేంద్ర, కావ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

## చదువుతోనే అభివృద్ధి సాధ్యం

- పాలమాకుల గ్రామ సర్పంచ్ సుష్మారాజ్‌భూపాల్

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 23: చదువుతోనే అభివృద్ధి సాధ్యమని పాలమాకుల గ్రామ సర్పంచ్ సుష్మారాజ్‌భూపాల్ తెలిపారు. శనివారం పాలమాకుల గ్రామంలోని ఆరు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతలు, అన్నప్రసాన, అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు పోషకాహారం తీసుకువడంతో పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. టీచర్లు కవిత, అరుణ, ప్రేమలత, మంజుల, నిర్మల, సుమలత, మహిళలు పాల్గొన్నారు.